గొర్రె తలలు.. పంది ఊపిరితిత్తుల సాయంతో శస్త్రచికిత్సలపై వైద్యులకు ప్రత్యేక శిక్షణ

కోబ్లేషన్ పరికరం సాయంతో గొర్రె తలకు శస్త్రచికిత్స చేస్తున్న ఆర్.విద్యాసాగర్. చిత్రంలో ఎంసీఐ పరిశీలకుడు సింగరి ప్రభాకర్

ఈనాడు, కర్నూలు : గొర్రె తలలు, పంది ఊపిరితిత్తుల సాయంతో వివిధ రకాల అనారోగ్యాలకు సంబంధించి శస్త్రచికిత్సలు ఎలా చేయాలన్న అంశంపై చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) వైద్యులకు శుక్రవారం కర్నూలు వైద్యకళాశాలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 25 ఏళ్ల తర్వాత కర్నూలులో నిర్వహించిన 44వ రాష్ట్రస్థాయి ఈఎన్‌టీ వైద్యుల మహాసభల్లో (ఏవోఐ ఏపీ కాన్-2026) భాగంగా నిర్వహించిన కార్యశాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు హాజరయ్యారు. మనిషి ముక్కు, గొంతు, నాలుక తదితర అవయవాలకు చేసే శస్త్రచికిత్సలపై శిక్షణ ఇచ్చేందుకు గొర్రె తలలను ప్రత్యామ్నాయంగా ఉపయోగించారు. శిక్షణ తీసుకోవడానికి వచ్చిన కొందరు వైద్యులు తాము నేర్చుకున్న విషయాల ఆధారంగా జంతువుల తలలకు శస్త్రచికిత్సలు చేసి తమ నైపుణ్యాలను పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంసీఐ పరిశీలకుడిగా డాక్టర్ సింగరి ప్రభాకర్ హాజరయ్యారు. జీవన సాఫల్య పురస్కారాలకు విజయవాడకు చెందిన డాక్టర్ సింగరి ప్రభాకర్, అనంతపురానికి చెందిన డాక్టర్ జె.శ్రీనాథ్‌ను ఎంపిక చేసినట్లు ఈఎన్‌టీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. మహాసభల నిర్వాహక ఛైర్మన్ డాక్టర్ పి.హరికృష్ణ, కోశాధికారి డాక్టర్ మహేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ ధ్రువీకరణ స్వచ్ఛందంగా వినియోగానికి అనుమతి

ఈనాడు, అమరావతి: మీసేవా కేంద్రాల్లో వివిధ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించేటప్పుడు గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాల్లో దివ్యాంగుల వైకల్య నిర్ధారణ, ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో దరఖాస్తుదారుల ఆధార్ ధ్రువీకరణను స్వచ్ఛందంగా వినియోగించుకునేందుకు మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, స్వర్ణ కార్యాలయాల్లో ఉద్యోగులకు ప్రభుత్వం అనుమతించింది. ఆధార్ ధ్రువీకరణ విఫలమైనా ప్రజలకు సేవలు నిరాకరించరాదని శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రత్యామ్నాయ గుర్తింపు విధానాన్ని కూడా వినియోగదారులకు తెలియజేయాలని ప్రభుత్వం వివరించింది. ఆధార్ వివరాలు సురక్షితంగా ఎన్‌క్రిప్ట్ చేసి భద్రపరచాలని సూచించింది.

10 ఎకరాల పారిశ్రామిక భూమి ఇ-వేలం

IFFCO కిసాన్ SEZ లిమిటెడ్ (IKSEZ) వారు ఆమోదిత పారిశ్రామిక సెక్టార్ల నుండి పారిశ్రామిక/ తయారీ యూనిట్ నెలకొల్పుటకు 99 సంవత్సరాల లీజు ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలం, తలమంచి రెవెన్యూ గ్రామం, రేగడిచెలిక పంచాయతీ, రాచర్లపాడు గ్రామం, IKSEZ, గేట్ నెం.1, బ్లాక్ నెం.10లో గల 10 ఎకరాల పారిశ్రామిక భూమి కేటాయించుటకు పోటీ ఇ-వేలం ద్వారా బిడ్లు కోరుచున్నారు.

ప్రతిపాదిత 10 ఎకరాల పారిశ్రామిక భూమికి రిజర్వు ధర: రూ.8.70 కోట్లు మరియు బయానా (ఇఎండి): 8.7 లక్షలు. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు మరింత సమాచారం, నియమ నిబంధనలు మరియు విధానం కొరకు ఇ-వేలం పోర్టల్ https://bankeauctions.comను చూడవచ్చును.

వేలం వివరాలను చూడటానికి, E-Auction Portalలోని Search Barలో Auction ID 240498ను టైప్ చేసి శోధించండి.

AMARAVATI GROWTH and INFRASTRUCTURE CORPORATION LIMITED (AGICL)
2nd FLOOR, APCRDA OFFICE, RAYAPUDI, THULLURU MANDAL, AMARAVATI-522237(A.P.)
E-PROCUREMENT TENDER NOTICE
RFP. No. 18/MD/CE/AGICL/2026 dated 11-September-2026
Name of Work: "RFP for engagement of project management consultants for Construction of Amaravati Sangamam at Sakhamuru Village, Amaravati, Andhra Pradesh". The bid can be downloaded on AP e-procurement portal from **12-September-2026 15:00hrs.** For further details, please refer to **www.apeprocurement.gov.in** and **www.agicl.org.**
Sd/- Managing Director, AGICL, Amaravati

APGENCO
AP POWER GENERATION CORPORATION Ltd., VS, VIJAYAWADA-520 004
(A Govt. of A.P Undertaking)
NIT No:M100031619-M12 Tender ID.986697
Name of the work: "Procurement of two stage oil free water cooled screw air compressor with motor and drier for utilizing in ash plant of stage-III/Dr. MVR.RTPP" through e-procurement.
Schedule available Date & Time: 10-09-2026 - 12.00 PM onwards
Bid submission Closing Date & Time: 28-09-2026 - 02.00 PM
For other details visit the website: https://tender.apeprocurement.gov.in. Phone: 08563 - 262872
DIPR No. 5422PP/CL/Advt/1/1/2021-22

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
(A Government of Andhra Pradesh Undertaking & An ISO 27001-2022 Certified Company)
E-PROCUREMENT TENDER NOTICE
APTRANSCO invites bids online against **Spec No. e-EHVT-57/2026** for "Supply, Erection, Testing and Commissioning of CTT/Anchor Towers along with connecting stringing works including Dismantling of Existing Towers and Conductors, and Transportation of Dismantled Scrap to the Designated Location in the CRDA Seed Capital Area" required for Shifting/Diversion of Existing 4 Nos. 220 kV Transmission Lines with U/G cable in CRDA, Guntur District.
Tenders are available in **http://www.apeprocurement.gov.in** from **17.09.2026 at 17:00 Hrs** Phone No. **0866-2429232, 9490153087, 9491053731.**
R.O.No.GMCC/APTRANSCO/137/26-27
Sd/- Chief Engineer/Projects

AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LIMITED
2nd Floor, APCRDA Project Office, Rayapudi, Thulluru Mandal, (A.P.)
E-PROCUREMENT TENDER NOTICE
NIT No. 36/PROC/MAU61/194/2026-HB/3rd Call, Dated: 11-09-2026
Name of the work: "Providing Façade Glazing & Cladding works like Glass, Cladding, Crown, Atrium, Canopy Skylight, Column Cladding, PV Panel & BMU works in Integrated Andhra Pradesh State Secretariat & HoD Offices (GAD Tower) in Amaravati Government Complex, Andhra Pradesh". **Est. Cost - Rs.442.00 Crores.**
NIT No. 37/PROC/MAU61-USI0HB(OTH)/148/2026-HB/3rd Call, Dated: 11-09-2026
Name of the work: "Providing Façade Glazing & Cladding works like Glass, Cladding, Crown, Atrium, Canopy Skylight, Column Cladding, PV Panel & BMU works in Integrated Andhra Pradesh State Secretariat & HoD Offices (Tower 3&4) in Amaravati Government Complex, Andhra Pradesh". **Est. Cost - Rs.727.00 Crores.**
NIT No. 38/PROC/MAU61-USI0HB(ITWR)/1/2026-HB/3rd Call, Dated: 11-09-2026
Name of the work: "Providing Façade Glazing & Cladding works like Glass, Cladding, Crown, Atrium, Canopy Skylight, Column Cladding, PV Panel & BMU works in Integrated Andhra Pradesh State Secretariat & HoD Offices (Tower 1&2) in Amaravati Government Complex, Andhra Pradesh". **Est. Cost - Rs.909.00 Crores.**
The bid can be downloaded on AP e-procurement portal from **15.09.2026 to 22.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **22.09.2026 up to 15.00 Hrs,** Technical bid opening **22.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.agicl.org.**
Sd/- Managing Director, AGICL, Amaravati

టెండరు ప్రకటన
ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (AP MSME DC)
2వ అంతస్తు, పివిఎస్ టవర్స్, మంగళగిరి-522 503.
ఇ-మెయిల్: apmsmedc@ap.gov.in
టెండరు (2వ పిలుపు) నోటీసు నెం.APMSMEDC/INC/64/34/2026, తేది 11.09.2026.
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్ (ఎస్ఇఆర్‌పి-ఎపి) తరపున ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో స్వయం ఎపి బ్రాండ్ క్రింద ఎస్‌హెచ్‌జి సంస్థల కొరకు ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు / ప్యాకేజింగ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు స్థాపించుట కొరకు యంత్రాలు మరియు పరికరాల సరఫరా, స్థాపన, పరీక్షించుట, పనిచేయించుట మరియు ప్రయోగాత్మకంగా నడుపుట కొరకు తయారీదారులు/ అధీకృత డీలర్లు/ పంపిణీదారులు మరియు అర్హత గల బిడ్డరుల నుంచి సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. మెషినరీ వివరాలు: **షెడ్యూల్ ఎ:** పౌచ్ సీలింగ్, కోడింగ్ మరియు లేబిలింగ్ ఎక్విప్‌మెంట్, **షెడ్యూల్ బి:** ఫిల్లింగ్ మెషిన్లు, **షెడ్యూల్ సి:** ప్యాకింగ్, వేయింగ్ మరియు వ్యాక్యూమ్ ప్యాకేజింగ్ మెషిన్లు, **షెడ్యూల్ డి:** ఫుడ్-సేఫ్టీ, ఫుల్‌ఫిల్‌మెంట్ మరియు అనుబంధ ఎక్విప్‌మెంట్, **షెడ్యూల్ ఇ:** బాట్లింగ్, నాణ్యతా నియంత్రణ, శిక్షణ మరియు ఫుల్‌ఫిల్‌మెంట్ సపోర్ట్ ఎక్విప్‌మెంట్. టెండరు డాక్యుమెంట్‌ను సెంట్రల్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (సిపిపిపి) మరియు **AP MSME DC** వెబ్‌సైట్ **https://eprocure.gov.in/eprocure/app** మరియు **www.apmsmeone.ap.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. అదనపు సమాచారం లేదా స్పష్టీకరణ కొరకు బిడ్డర్లు వీరిని సంప్రదించవచ్చు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, **AP MSME DC,** మొబైల్ + 91-8886611154, ఇమెయిల్: **ceo-apmsmedc@ap.gov.in.** బిడ్ దాఖలుకు ఆఖరి తేది 26.09.2026 సా. 5.00 గం. వరకు.
సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
APMSMEDC.
DIPR No.5426PP/CL/ADVT/1/1/2021-22

ఆ మెరుపుల వెనక ఆపదలున్నాయ్!



వినాయక విగ్రహాల రంగులతో జాగ్రత్త

ఏ పదార్థంతో చేసినా ఆకట్టుకునే రూపం గణపయ్యది. అయితే చాలామంది పీవోపీ, రసాయన రంగుల గణపతి విగ్రహాన్ని నెలకొల్పేందుకే మొగ్గుచూపుతున్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రైవేటుగా పలు ఎన్‌జీవోలు పీవోపీ విగ్రహాలు వద్దని ప్రచారం చేస్తున్నాయి. వాటి వల్ల కలిగే హానిని ఏటా తమ నివేదికల్లో వెల్లడిస్తున్నాయి. ఆ విగ్రహాలకు అందం తెచ్చే రంగులు మరింత ప్రమాదకరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. ఆకట్టుకునే వర్ణాల వెనక చాలా ఆపదలున్నాయని చెబుతోంది.

- విగ్రహానికి రంగులుంటే మనకు నష్టమేంటి? అని సందేహం రావచ్చు. వారం రోజులు పూజలు చేస్తాం. అదే ప్రతిమను పట్టుకొని, ప్రసాదం పంపిణీ చేస్తాం. చివరికి మన పరిసరాల్లోని నీటి వనరుల్లోనే నిమజ్జనం చేస్తాం. అంటే విగ్రహం మోసుకొచ్చే రసాయనాలన్నీ మన పరిసరాల్లోని వనరులనే కలుషితం చేస్తాయని గ్రహించాలి.
- విగ్రహాలకు ఉపయోగించే రసాయన రంగుల్లో సీసం, పాదరసం, కాడ్మియం, క్రోమియం, ఆర్సెనిక్, నికెల్, కాపర్, జింక్, మాంగనీస్, కోబాల్ట్ ఉంటాయి. వీటిలో సీసం, పాదరసం, కాడ్మియం, ఆర్సెనిక్ విషపూరిత భారలోహాలు. పర్యావరణం, జీవజాలంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి.

పీవోపీ

పీచును ప్రతిమ మౌల్డ్‌లో పేర్చి.. దానిపై నీళ్లలో కలిపిన పీవోపీని పోస్తారు. అది గట్టిపడి ప్రతిమగా మారుతుంది. పీవోపీలో ప్రధానంగా కాల్షియం సల్ఫేట్ ఉంటుంది.

ప్రభావం: ఒకసారి గట్టిపడిన పీవోపీ మళ్లీ అంత త్వరగా నీటిలో కరగదు. నిమజ్జనం చేశాక నీటి అడుగున పేరుకుపోతుంది. నెమ్మదిగా పైనున్న రంగులు, పిగ్మెంట్లు నీటిలో కలిసి, కలుషితం చేస్తాయి. రంగుల రూపంలోని భార లోహాలు నీటిలో చేరి 'ఆహార గొలుసు'లోకి ప్రవేశిస్తాయి. దానివల్ల జీవులకు ప్రమాదం ఏర్పడుతుంది.

సీసం

విగ్రహాలకు వేసే పసుపు, ఎరుపు, నారింజ రంగుల్లో సీసం ఉంటుంది. ఎంతో ముచ్చటగా ఆకట్టుకునే లేత నీలం రంగులో ఎక్కువ పరిమాణంలో ఉపయోగిస్తారు.

ప్రభావం: పిల్లల నాడీ వ్యవస్థ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలం దీని ప్రభావానికి గురైతే కిడ్నీలు, ఇతర అవయవాలు దెబ్బతింటాయి.

కాడ్మియం

ఎరుపు, నారింజ, నలుపు జిగేల్‌మనాలంటే కాడ్మియం ఉండాల్సిందే. ప్రకాశవంతమైన పిగ్మెంట్లలో కాడ్మియం సమ్మేళనాలను ఉపయోగిస్తారు.

ప్రభావం: దీర్ఘకాలికంగా కాడ్మియం శరీరంలోకి చేరితే మూత్రపిండాలు, ఎముకలపై ప్రభావం పడుతుంది. శ్వాసకోశ సమస్యలు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారితీస్తుంది.

ఇవి పరిహరిద్దాం!

మండపాల అలంకరణకు వాడే ప్లాస్టిక్ పూలు, మెరుపుల తోరణాలను పరిహరిద్దాం. మండపాల్లో చేసే నిత్య పూజల్లో తాజా పూలు వాడడం మేలు. సహజ పూలు, పత్రాలను ఎన్నివాడినా అవి పర్యావరణానికి మేలు చేస్తాయి థర్మోకోల్ ప్యానెళ్లు కూడా ప్లాస్టిక్ ఫోంతో చేసినవే వాడుతున్నారు. వాటిని నిమజ్జనం రోజు తీసుకెళ్లి చెరువులో వేస్తాం. పారిశుద్ధ్య సిబ్బంది వాటిని కాల్చేయకపోతే మళ్లీ ఏడాదైనా అక్కడే చూడొచ్చు. కాల్చేస్తే వచ్చే విషపూరిత వాయువులు(డయాక్సిన్లు) ఎంతో హాని చేస్తాయి.

■ అన్నదానం చేసేందుకు వాడే ప్లాస్టిక్ ప్లేట్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులు డ్రైనేజీ మార్గంలో పడి ఆ మార్గాన్ని మూసేస్తాయి.

రసాయనాల సమ్మేళనం

రసాయనాల్లేకుండా ప్రకృతి హితమైన ప్రతిమలు ఎన్నో విధాలుగా తయారు చేయొచ్చు. పీవోపీ ఏ రకంగానూ మంచిది కాదు. ఆకట్టుకునే రంగుల విగ్రహాల వెనుక ఎంత నష్టం ఉందో ఆలోచించి.. పండగను పర్యావరణ హితంగా చేసుకోవాలి.

– మురళీధర్‌రెడ్డి,
రసాయనశాస్త్ర ఆచార్యుడు,
ఉస్మానియా యూనివర్సిటీ

పాదరసం

కెంపు ఎరుపు, గులాబీ రంగులలో ఈ రసాయనం ఉంటుంది.

ప్రభావం: అత్యంత విషపూరితమైన లోహం. నాడీ వ్యవస్థలో సమస్యలకు కారణం అవుతుంది. చూపు మందగించడం, కాళ్లు, చేతులు వణుకు వంటి సమస్యలు వస్తాయి.

క్రోమియం

పచ్చ, ఆకుపచ్చ రంగులు సహజంగా కనిపించేందుకు దీన్ని ఉపయోగిస్తారు.

ప్రభావం: తీవ్రమైన ఎలర్జీలు, చర్మంపై పుండ్లు, కంటిచూపు సమస్యలు వస్తాయి. ఇది క్యాన్సర్ కారకం.

- ఈనాడు, హైదరాబాద్

ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చిత్రంలో ఆలయ బోర్డు సభ్యులు, అధికారులు

త్రిప్రయార్ శ్రీరామస్వామిని దర్శించుకున్న పవన్ కల్యాణ్

ఈనాడు, అమరావతి: సుప్రసిద్ధ శ్రీరామక్షేత్రం, నాలంబలం యాత్రలో ప్రధానమైన ఆలయాల్లో ఒకటైన కేరళం రాష్ట్రంలోని త్రిప్రయార్ శ్రీరామస్వామిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయంలో ఒకరోజు దీపారాధనకు విరాళం అందించడంతో పాటు దీపాలు వెలిగించారు. శ్రీరామస్వామికి సంధ్యాకాలపు అర్చనలు చేశారు. ఆలయ సంప్రదాయాలను అనుసరించి చేపలకు ఆహారం అందించే సేవలో పాల్గొన్నారు. అంతకుముందు దేవస్థానం బోర్డు ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పవన్ కల్యాణ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ ఆలయానికి సమీపంలోనే పవన్ కల్యాణ్ ఆయుర్వేద వైద్యం చేయించుకుంటున్నారు.

రూ.కోటితో 2 జిల్లాల్లో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడి

ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను రూ.కోటి సీఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులతో పునరుద్ధరిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అల్లూరి జిల్లాలో 12, ఏలూరు జిల్లాలో 13 అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధి చేయనున్నట్లు ఎక్స్ వేదికగా శుక్రవారం ఆయన వెల్లడించారు. 'మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందిన చిన్నారులకు పూర్తిస్థాయి బాల్య సంరక్షణ, సృజనాత్మకత, పౌష్టికాహారం తదితర సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నెలాఖరులోగా పనులు ప్రారంభమవుతాయి' అని ఆయన పేర్కొన్నారు.

సంజీవని కార్పస్ ఫండ్‌తో అటవీ అమరవీరుల కుటుంబాలకు అండ

'కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంజీవని పేరిట కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అటవీ అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటున్నాం. ప్రతి వీరుడినీ గౌరవించుకుంటూ వారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తున్నాం' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అటవీ సంపద పరిరక్షణకు త్యాగాలు చేసిన అటవీశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా నివాళులు అర్పించారు. 'విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వారి ధైర్య సాహసాలు, అంకిత భావం, అడవుల పరిరక్షణ పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తాయి' అని పవన్ పేర్కొన్నారు.

ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- విశాఖలో 'ఎంఎస్ఎంఈ'ల బిజినెస్ ఎక్స్‌పోను ప్రారంభించిన మంత్రి దుర్గేష్

ఎంఎస్ఎంఈల బిజినెస్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్.చిత్రంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నిర్వాహకులు

ఈనాడు-విశాఖపట్నం, ఎంవీపీకాలనీ-న్యూస్‌టుడే: 'రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. పారిశ్రామిక వృద్ధిని పెంచడం, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు...ఏపీ ఎంఎస్ఎంఈ, ఆంత్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0(2024-29) అమలు చేస్తోంది. దీని ద్వారా 2030 నాటికి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యం' అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. విశాఖలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ నిర్వహిస్తోన్న 'ఎంఎస్ఎంఈ బిజినెస్ ఎక్స్‌పో-2026'ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఎంఎస్ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, స్టార్టప్ నిర్వాహకులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

ప్రతి నియోజకవర్గంలో ఒక మైక్రో పార్కు

'రాష్ట్రంలో 1.75 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో భాగంగా...ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున మైక్రో పార్కులను ఏర్పాటు చేస్తున్నాం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సరైన సూచనలు, కన్సల్టెన్సీ సేవలు అందిస్తూ వ్యాపారాభివృద్ధికి సహకారం అందిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న విశాఖ లాంటి నగరంలో ఇలాంటి బిజినెస్ ఎక్స్‌పోలు ఏర్పాటు చేయడం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంచి మార్గదర్శకం లభిస్తుంది' అని దుర్గేష్ తెలిపారు. ఎక్స్‌పోలో 187 స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ ఎండీ రవి సుభాష్, ఎంపీ శ్రీభరత్, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాల్సిందే

- విజయవాడలో బ్యాంకు ఉద్యోగుల ధర్నా

ధర్నాకు హాజరైన బ్యాంకు ఉద్యోగులు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: బ్యాంకులకు ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాల్సిందేనని ఉద్యోగ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల దీర్ఘకాలిక, అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒకరోజు సమ్మెలో భాగంగా శుక్రవారం విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.ఎన్.ఆర్.శేఖర్ మాట్లాడారు. వారానికి ఐదు రోజుల పని దినాలు ప్రవేశపెట్టాలన్న తమ ప్రధాన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని మండిపడ్డారు. 2020 నవంబరులో కుదిరిన ఒప్పందంలో ఐదు రోజుల పని విధానంపై మరింత చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటామని హామీ ఇచ్చి.. తరువాత విస్మరించడం విచారకరమని అన్నారు. 2024లో కుదిరిన ఒప్పందంలో కూడా ఈ అంశాన్ని అంగీకరించారని గుర్తు చేశారు. అందుకు ప్రతిగా రోజూ అదనంగా 45 నిమిషాల పాటు పని చేసేందుకు యూనియన్లు అంగీకరించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి సర్కిల్ ప్రధాన కార్యదర్శి జి.కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ.. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ రాష్ట్ర పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్‌గా రఘువీరారెడ్డి

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్.రఘువీరారెడ్డి, జేడీ శీలం ఛైర్మన్, కన్వీనర్లుగా రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటీని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నియమించారు. మస్తాన్ వలీ, ఎంఎం పల్లంరాజు, గిడుగు రుద్రరాజు, సిరివెల్ల ప్రసాద్, జి.ఉషానాయుడు, కిల్లి కృపారాణి, ఎన్.తులసిరెడ్డి సభ్యులుగా ఉంటారని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా, పీసీసీ సమన్వయకర్తగా ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యవహరిస్తారని వివరించారు.

జగన్ ఇచ్చిన అవార్డులు ఇప్పుడు నకిలీవా?

క్రీడాకోటా నియామకాలపై ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

జగన్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఖోఖో క్రీడాకారుడు రామ్మోహన్ ఫొటోను చూపుతున్న ఎమ్మెల్సీ

ఈనాడు, కడప: 'కష్టపడి క్రీడల్లో పతకాలు సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులపై వైకాపా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది. అర్హులైన క్రీడాకారులను నకిలీలంటూ వారి జీవితాలతో చెలగాటమాడుతోంది' అని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి మండిపడ్డారు. కడపలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పతకాలు సాధించిన క్రీడాకారుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, వైకాపా హయాంలోనే వారు అందుకున్న పురస్కారాల వివరాలను ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ప్రదర్శించారు. 'సాఫ్ట్‌బాల్ విజేత శివాజీనాయక్.. జాతీయ స్థాయిలో 40కి పైగా పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. మాజీమంత్రి రోజా చేతులమీదుగా అవార్డు పొందారు. జగన్ ప్రభుత్వం రూ.3లక్షల నగదు బహుమతి ఇచ్చింది. వైకాపా ఇచ్చిన జీవో, అవార్డులు ఇప్పుడు నకిలీవా?' అని ప్రశ్నించారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఖోఖో క్రీడాకారుడు రామ్మోహన్‌ను నాటి సీఎం జగన్ సత్కరించి అభినందించారు. అతడిని ఈ రోజు నకిలీ అని నిందించడం వైకాపా దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. హ్యాండ్‌బాల్ ప్లేయర్ వీరాంజనేయులు.. యోగి వేమన విశ్వవిద్యాలయం జట్టు కెప్టెన్‌గా, కాలికట్ పోటీల్లో ప్రతిభ చూపిన విజయాలపై గతంలో సాక్షి పత్రికలోనే ప్రశంసల వార్తలు వచ్చాయని గుర్తుచేశారు. 'నాగరాణి (వాలీబాల్), వాణి (బాల్ బ్యాడ్మింటన్), కావేరి (ఖోఖో).. వీరంతా శ్రీ వేంకటేశ్వర వర్సిటీ, యోగి వేమన వర్సిటీలకు ప్రాతినిధ్యం వహించి, టెట్‌లో 90కి పైగా మార్కులు సాధించి ఉద్యోగాలు పొందారు. వీరి కష్టాన్ని నకిలీ అని బ్రాండింగ్ చేయడం ఎంతవరకు న్యాయం' అని నిలదీశారు. ◆ గ్రూప్-1 అక్రమాలు బయటపడతాయనే భయంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకు డీఎస్సీ, క్రీడాకోటాపై జగన్ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని రాంగోపాల్‌రెడ్డి విమర్శించారు.

కూటమి ఐక్యతను చూసి ఓర్వలేకే జగన్ వ్యాఖ్యలు

మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

ఈనాడు, అమరావతి: ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చకు వచ్చే ధైర్యం లేక.. నాలుగు గోడల మధ్య మైక్ ముందు మాట్లాడుతూ జగన్ తన రాజకీయ అసమర్థతను బయటపెట్టుకుంటున్నారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు మార్లు చర్చకు సిద్ధమని సవాల్ చేసినా ఎందుకు ముందుకు రాలేదని శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. 'డీఎస్సీ విషయంలో భాజపా, జనసేన సిగ్గుతో తలవంచుకోవాలని జగన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. కూటమి పార్టీల ఐక్యతను చూసి జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, అవినీతిలో కూరుకుపోయి, తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్ క్రాక్రోచ్‌గా మారతాననడం హాస్యాస్పదం' అని మంత్రి నిలదీశారు.

డీఎస్సీ నియామకాల్లో అక్రమాలుంటే ఆధారాలు చూపండి

వైకాపా నేతలకు తెదేపా ఎంపీ శివనాథ్ సవాల్

మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్, పక్కన వేముల రామకృష్ణ

విజయవాడ (పటమట), న్యూస్‌టుడే: డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వైకాపా నేతలు.. అందుకు తగ్గ ఆధారాలు బయటపెట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ సవాల్ చేశారు. విజయవాడలోని ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఆర్లపాడు గ్రామానికి చెందిన వేముల రామకృష్ణ డీఎస్సీలో అక్రమంగా ఉద్యోగం సాధించారంటూ వైకాపా అనుకూల మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేశారని, అందులో వాస్తవం లేదని ఎంపీ పేర్కొన్నారు. రామకృష్ణ ప్రస్తుతం ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న విషయమే అందుకు నిదర్శనమని చెప్పారు.

నాకు ఉద్యోగమే రాలేదు: వేముల రామకృష్ణ

ఇటీవల ఓ మహిళ టీవీ చర్చా కార్యక్రమంలో తాను ఉపాధ్యాయ పోస్టును రూ.15 లక్షలకు కొనుగోలు చేసి, ఉద్యోగం చేస్తున్నట్లు ఆరోపణలు చేయడం బాధాకరమని వేముల రామకృష్ణ తెలిపారు. డీఎస్సీలో తాను క్వాలిఫై కాలేదని, తనకు ప్రభుత్వ ఉద్యోగం కూడా రాలేదని ఆయన స్పష్టం చేశారు. తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని చెబుతున్న మీరు.. అందుకు ఆధారాలు చూపించాలని సవాల్ చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం తనను దోషిగా చూపించే ప్రయత్నం జరుగుతోందని, ప్రస్తుతం తాను ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నట్లు రామకృష్ణ పేర్కొన్నారు.

బెంగళూరుకు జగన్

ఈనాడు, అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ శుక్రవారం బెంగళూరుకు వెళ్లారు. మంగళవారం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన ఆయన.. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గ వైకాపా స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. గురువారం అక్కడే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం తిరిగి బెంగళూరుకు బయల్దేరి వెళ్లారు.

SRI VENKATESWARA UNIVERSITY, TIRUPATI
(Accredited with 'A+' Grade by the NAAC)
CENTRE FOR DISTANCE AND ONLINE EDUCATION(CDOE)
(Recognised by UGC-Distance Education Buereau)
ADMISSION NOTIFICATION FOR THE CALENDAR YEAR 2026-27
PG Courses : M.A.: Telugu, English, Economics, History, Social Work, Sociology, M.Li.Sc., M.Sc., Computer Science, Mathematics, Physics Chemisty, Satatistics, Botany, Zoology, M.Com., M.Com.,(Financial Management), MBA (Master of Business Administration)
Diploma Courses : 1)Industrial Relations & Personal Management 2) Guidance & Counselling
Online Courses : 1) MBA (Master of Business Administration) 2) MCA(Master of Computer Application), 3) M.A. English, 4) M.A. Economics, 5) M.Com (Financial Management)
ONLINE REGISTRATION STARTS FROM : 12.09.2026
For Further details see website :www.svucdoe.ac.in
Ph:0877-2289380, Cell: 9177220642, 9705105270 Prof. V.Ramesh Babu, Director

నేడు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు

విశాఖపట్నం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వాయవ్య-పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకొని ఉన్న దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలపై అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 'ఇది రాగల 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ బలపడే అవకాశముంది. దీని ప్రభావంతో శనివారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశముంది. ఉత్తరాంధ్ర తీరంలో గంటకు 50-60, దక్షిణ కోస్తా తీరం వెంబడి 40-50 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీస్తాయి. శ్రీకాకుళం జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా ఎంఎస్‌పల్లిలో 39.7, అనకాపల్లి జిల్లా పరవాడలో 17.7, కాకినాడ జిల్లా శంఖవరంలో 16.5, అల్లూరి సీతారామరాజు జిల్లా రామరాజపాలెంలో 15.5, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, కాకినాడ జిల్లా వేలంగిలో 15 మి.మీ. వర్షపాతం నమోదైంద'ని పేర్కొంది.

GOVERNMENT OF ANDHRA PRADESH
COMMISSIONERATE OF HIGHER EDUCATION
APPGECET-2026ADMISSIONS
NOTIFICATION FOR COUNSELLING OF GATE/GPAT/APPGECET-2026
The qualified & eligible candidates of **PGECET & GATE/GPAT-2026** desirous of seeking admission into M.Tech/ M.Pharmacy/ Pharm.D (PB) Courses are informed that the web counseling process comprising payment of processing fee cum registration, online certificate verification and option entry will be conducted from **16-09-2026 to 25-09-2026.** For details visit website **https://cap.apcfss.in**
Date: 10-09-2026
Place: Mangalagiri
Sd/- V. Padma Rao
JOINT DIRECTOR & CONVENOR
DIPR No. 5421PP/CL/Advt/1/1/2021-22 PGECET&GATE/GPAT-2026 ADMISSIONS